మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 13 జూన్ 2024 పేజీలు 8

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపీ డా.మల్లు రవి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా ఈరోజు ఉదయం నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిదిలోని నాగర్ కర్నూల్ మండలం ప్రాథమిక పాఠశాల గగ్గాలపల్లి, తాడూర్ లోని కస్తూరిబా రెసిడెన్సీయల్ స్కూల్స్ నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని టీచర్స్ , విద్యార్థుల హాజరు పాఠశాల భవన%శీ%,బాత్రూంలు మెరుగు పర్చాలని అలాగే విద్యార్థుల సంఖ్య పెంచలని సూచించారు. ప్రభుత్వం నిర్వహించే బడి బాట కార్యక్రమనికి 2000 వేల కోట్లు నిధులు మంజూరు చేసి విద్య నైపుణ్యం, పిల్లల ఆరోగ్యం, పాఠశాలల ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్లేగ్రౌండ్ అన్ని అభివృద్ధి చేయాలని ముఖ్య మంత్రి సూచించినట్లు తెలిపారు. పాఠశాలలో మొక్కలు ఎక్కువ గా పెంచలన్నారు. అనంతరం కరువు కూలీలను కలిసి వారి సమస్యలు తెల్సుకున్నారు. వచ్చే నెల నుండి ఉపాధి హామీ కూలీలకు 300 రూపాయల కూలి వస్తుందని హామీ ఇచ్చారు.

### నాలుగైదు రోజుల్లో పనులు పూర్తి చేయాలని
## అధికారులకు హెచ్చరిక

- మెడికల్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్
- గదుల నిర్మాణం పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో యజమానిపై కలెక్టర్ అసహనం



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** మండలంలోని అప్పక్ పల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల ను బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. దాదాపు పూర్తి కావచ్చిన వైద్య కళాశాల భవన సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్ చివరి దశ పనులను రెండు, మూడు రోజులలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కళాశాలలో ప్రిన్సిపల్ గది, ఎగ్జామినేషన్ హాల్, లెక్చర్ రూమ్, వివిధ ల్యాబ్ ల ఏర్పాటు కోసం కొనసాగుతున్న తుది దశ నిర్మాణ పనులను చూశారు. ప్రిన్సిపల్ గదితో పాటు, తరగతుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన విశాలమైన గదులలో అవసరమైన ఫర్నిచర్, ఇతర వసతి సౌకర్యాల పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అలాగే కళాశాలలో విద్యుత్ సరఫరా కోసం కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని, కళాశాలకు అవసరమైన ఇంటర్నెట్ సౌకర్యం కోసం బిఎస్ఎన్ఎల్ అధికారులతో మాట్లాడి వెంటనే కనెక్షన్ తీసుకోవాలని చెప్పారు. కళాశాల బయటా, లోపల మొత్తం సీసీ కెమెరాలను గురువారం సాయంత్రం వరకు అమర్చాలని తెలిపారు. వాటితో పాటు కళాశాల ఆవరణ చుట్టూ పెద్ద పెద్ద మొక్కలను నాటాలని సూచించారు.

మిగతా 2లో

- మనిగిల్ల శివారులో యధేచ్ఛగా వ్యభిచారం?
- వనపర్తికి చెందిన ధనవంతుల పిల్లలే టార్గెట్‌గా దందా...!
- కూలీ పనులు చేసుకునే మహిళలతో పాడు పని
- అటువైపు కన్నెత్తి చూడని అధికారులు



# ముందు కల్లు.. తరువాత కౌగిళ్లు..!

**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మనిగిల్ల గ్రామ శివారులో ఉన్న పెద్ద వాగు పరిసరాలే కేంద్రంగా వ్యభిచారం దందా దర్జాగా కొనసాగుతుంది. ధనార్జనే ధ్యేయంగా కొందరు అక్రమార్కులు వనపర్తి పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల్లో కూలీ పని చేసుకునే కూలీలను వ్యభిచార దందాలోకి దించుతున్నారు. వనపర్తి పట్టణానికి చెందిన ధనవంతుల పిల్లలైన యువకులే టార్గెట్‌గా ఈ దందాను నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. మనిగిల్ల , జగత్‌పల్లి గ్రామాల మధ్యలో గల పెద్ద వాగు పరిసర ప్రాంతాలలో లభించే ఈత కల్లు కోసం వనపర్తికి చెందిన యువకులు నిత్యం ఇక్కడికి వస్తుంటారు. ఇదే అదునుగా భావించిన కొందరు వీరితో దందాకు తెరలేపారు. ధనవంతుల పిల్లలను ఈ రొంపిలోకి దింపితే వారు అనుకున్న టార్గెట్ విధంగా డబ్బులు వస్తాయన్నా ఆశతో యువకులను ఈ పాడుపనికి అలవాటు చేస్తున్నారు. మొదట కల్లు ... ఆ తరువాత కౌగిళ్లు అన్న చందంగా ఇక్కడ వ్యభిచారం కొనసాగుతుంది. మహిళల ఫోటోలు, ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచుకుని విటులకు నచ్చిన వారిని పిలిపించి మరి వ్యభిచారాన్ని నిర్వహిస్తున్నారు. వాగు పొదవున ఎక్కడో ఒకచోట ప్రతి రోజు ఇలాంటి సంఘటనలు జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడా చూడడం లేదు.

మిగతా 2లో

## వివాదంలో వెల్‌నెస్ సెంటర్

- ఇన్‌ఛార్జ్ అధికారి ఇష్టారాజ్యం - క్రిందిస్థాయి సిబ్బందిపై పెత్తనం



**మహబూబ్‌నగర్‌న్యూస్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని పాత డియం & హెచ్‌ఓ కార్యాలయం ఆవరణంలో ఉన్న వెల్‌నెస్ సెంటర్ వివాదంలో ఉంది. ఇక్కడ పనిచేస్తున్న అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు జర్నలిస్టులకు సరైన వైద్య సౌకర్యాలు అందడం లేదు. మెడికల్ డాక్టర్లను వదిలి ఫిజియో థెరఫీస్టుకు ఇన్‌ఛార్జ్ ఇవ్వడం వల్ల పనితీరు అస్తవ్యస్తంగా మారింది. రాష్ట్ర స్థాయి అధికారి అండదండాలతో ఇన్‌ఛార్జ్ అధికారి క్రింది స్థాయి సిబ్బంది మీద పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొందరు సిబ్బందికి వేదింపులు తప్పడం లేదు అని తెలుస్తుంది. పూర్తిస్థాయి విచారణ జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి అని స్థానికిలు అభిప్రాయ పడుతున్నారు. అయితే ప్రజారోగ్యంకు పెద్దపీత వేస్తున్న ప్రభుత్వం వెల్‌నెస్ సెంటర్లపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. అయితే మహబూబ్‌నగర్‌లో ఉన్న వెల్‌నెస్ సెంటర్ పనితీరు వివాదాస్పదంగా మారింది. ఉన్నత చదువులు చదివిన డాక్టర్లను వదిలి వెల్‌నెస్ సెంటర్‌కు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న ఫిజియోథెరఫీస్ట్ అంతా తానై వ్యవహరిస్తున్నారు అని తాను ఆడిందే ఆట, పాడిందే పాట అని విమర్శలు ఉన్నాయి. గత సంవత్సరం కాలంగా ఇన్‌ఛార్జ్‌గా ఉన్న ఈయన ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పాత కలెక్టర్ కార్యాలయం నుండి పాత డియం & హెచ్‌ఓ కార్యాలయానికి సామాన్లు మార్చడానికి అయిన ఖర్చు కన్నా ఎక్కువ చూపించి డబ్బులు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సమయపాలన పాటించకుండా వెల్‌నెస్ సెంటర్ ఇన్‌ఛార్జితోపాటు కొంతమంది డాక్టర్లు కూడా నామమాత్రంగా పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. ఇన్‌ఛార్జ్‌తో సత్సంబంధాలు కలిగియున్న కొంతమంది డాక్టర్లు మూడు నాలుగు గంటలు కూడా పనిచేయడం లేదు అని ఆరోపణ ఉంది. ఈ వెల్‌నెస్ సెంటర్‌పై అనేక ఆరోపణలు వస్తున్నా రాష్ట్రస్థాయి అధికారులు విచారణ చేయకుండా ఇన్‌ఛార్జ్‌కే మద్దతు ఇవ్వడంవల్ల క్రిందిస్థాయి సిబ్బంది వేదింపులకు గురౌతున్నారు అని తెలుస్తుంది. మెడికల్ డాక్టర్లను వదిలి ఫిజియోథెరఫిస్టుకు ఇన్‌ఛార్జ్ ఎలా ఇస్తారు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వివాదాల సుడిగుండంలో చిక్కుకున్న పాలమూరు వెల్‌నెస్ సెంటర్ పనితీరుపై పూర్తిస్థాయి విచారణ చేస్తే ఇక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి అని చెబుతున్నారు. రాష్ట్ర ఆరోగ్య శ్రీ సిఓ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

### డబల్ బెడ్ రూమ్
## లబ్ధిదారులకు న్యాయం చేస్తాం

- మరమ్మత్తులు చేయిస్తాం - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** డబల్‌బెడ్‌రూమ్ లబ్ధిదారులకు న్యాయం చేస్తామని, ఎవరు ఆందోళన చెందవద్దని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక నాయకులు, లబ్ధిదారులతో కలిసి పరిశీలిం చారు, అదేవిధంగా బస్టాండు కూడలిలో ఉన్న ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ ను పరిశీలించారు, ఎన్ని షాపులు ఉన్నాయి, లబ్ధిదారులను ఎంపిక చేశారా అన్న విషయంపై అధికారులు అడిగి తెలుసుకున్నారు, ఎస్సీ కాంప్లెక్స్ భవనం పూర్తయి ఐదు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు లబ్ధిదారులను ఎంపిక చేయలేదని దళిత సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు, త్వరలోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మరమ్మత్తులు చేయిస్తామని భరోసానిచ్చారు, 53 లక్షల ఎలక్ట్రిషన్ వర్క్ కు గాను 20 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు, లబ్ధిదారులకు ఏ అవసరం వచ్చిన స్థానిక నాయకులు బృంగి ఆనంద్ కుమార్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని సూచించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్,

మిగతా 2లో

## ముందు కల్లు... తరువాత కౌగిళ్లు...!

(మొదటిపేజీ తరువాయి)

ఇటీవల కాలంలో కొన్ని సంఘటనలు బహిర్గతమైనప్పటికీ కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. వాస్తవానికి ఒక ఈత చెట్టుకు సంవత్సరంలో కొన్ని రోజులు మాత్రమే ఈత కల్లు వస్తుంది. కానీ గత పది సంవత్సరాల నుంచి ఇక్కడ ఈత కల్లు పెంటలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈత కల్లు పేరిట కల్తీ కల్లును విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కల్లు తాగేందుకు వచ్చిన యువకులకు రుచికరమైన వంటలతో పాటు విందు, పొందు సౌకర్యాన్ని కొందరు వ్యక్తులు సమకూర్చుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈత కల్లు కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ నిర్వహించి యువత పెడదారిన పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## లబ్ధిదారులకు న్యాయం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీరాజ్ డిఈ దుర్గాప్రసాద్, తహసిల్దార్ ఇబ్రహీం, నాయకులు బృంగి ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, గోరటి శ్రీనివాసులు, ఎజాస్, శాన్వాజ్ ఖాన్, జిల్లెల్ల రాములు, రాం పర్వతాలు, పంబళ్ల సుధాకర్, సిపిఎం ఆంజనేయులు, ఏపీ మల్లయ్య, హనుమ నాయక్, చిత్తారి శీను, సంతు యాదవ్, రామరాజు, రేష్మ బేగం, చిన్న, మల్లేష్, రామకృష్ణ, సత్యనారాయణ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు హెచ్చరిక

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం బృందావన్ కాలనీలో కొనసాగుతున్న మెడికల్ కళాశాల హాస్టల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ మొదటి అంతస్తులో గదుల నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. నాలుగైదు రోజుల్లో అన్ని నిర్మాణ పనులు పూర్తి చేయించాలని భవన యజమాని గొల్ల బాలప్ప కు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. రామ్ కిషన్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్, టీఎస్ఎంఐడిసి అధికారులు పాల్గొన్నారు.

## భూసేకరణ వేగవంతం చేయాలి : కలెక్టర్

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ నుండి చించొలి వరకు నిర్మాణం చేస్తున్న నేషనల్ హైవే 167 ఎన్ నిర్మాణం లో భూ సేకరణ,భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లింపు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరం లో నేషనల్ హైవే 167 ఎన్ నిర్మాణ భూసేకరణ,నష్ట పరిహారం చెల్లింపు పై రెవెన్యూ,నేషనల్ హైవే,అటవీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. నేషనల్ హైవే 167 ఎన్ జిల్లాలో 0/%శీ% నుండి 60/255 వరకు 60 కి.మీ లలో 40 కిమీ నిర్మాణం పూర్తి కాగా 20 కి.మీ పెండింగ్ లో ఉందని,నిర్మాణం లో భూ సేకరణ,నష్ట పరిహారం చెల్లింపు ల పై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు,నేషనల్ హై వే ఈ. ఈ ఐ.రమేష్,ఆర్.డి. ఓ నవీన్,డి.ఎఫ్. ఓ సత్య నారాయణ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పదోన్నతులలో ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ఎస్టీలకు ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతులలో 10 శాతం రిజర్వేషన్ను అన్ని కేటగిరీల్లో ఎస్టీ రోస్టర్ పాయింట్లను క్రమముగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ కు బుధవారం టీజీ యూఎస్ జిల్లా పక్షాన వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం కల్పిస్తున్న పదోన్నతుల్లో సెక్షింగ్ విధానం పై ఆర్ ఓ ఆర్ పాటించాలి అన్నారు. పండిట్ పి ఈ టి పదోన్నతుల్లో రోస్టర్ పాయింట్ ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించాలి అన్నారు ఎల్ ఎఫ్ ఎల్ మరియు అన్ని ఎస్ ఏ పదోన్నతుల్లో రోస్టర్ పాయింట్ ప్రకారం ప్రమోషన్ కౌన్సెలింగ్ నిర్వహించాలని డిఈఓ కు వినతిపత్రం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిజి యూఎస్ అధ్యక్షుడు గోవింద నాయక్, జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి హిరాలాల్ రాథోడ్, బాలానగర్ మండలం అధ్యక్షుడు నారాయణ పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో ధాన్యం పరిశీలిస్తున్న తహశీల్దార్ కేసి ప్రమీల



**చారకొండ, మేజర్న్యూస్:** మండలంలోని జూపల్లిలో ఉన్న రైస్ మిల్లులను బుధవారం తహసీల్దార్ కేసి ప్రమీల ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం నిలవలను పరిశీలించారు. రైస్ మిల్లులలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) ప్యాడి నుంచి ఎన్ని బస్తాలు ఆలాట్ అయ్యాయి. వారు ఎంత డిమాండ్ చేశారు. ఎంత డెలివరి చేశారు. ఇంకా ఎంత చేయాలని రైస్ మిల్లుల యజమానులను అడిగి తెలుసు కొన్నారు. 2021, 22, 23లో నిల్వ ఉంచిన రబి, ఖరీఫ్ వడ్లను పరిశీలించారు. నిందనల ప్రకారం మిల్లులను నడపాలని నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగం బలోపేతానికి సీఎం కృషి : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

## - విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నంతంగా రాణించాలి : జిల్లా కలెక్టర్





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని, రాష్ట్రం లో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. బడిబాట లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్, పాఠ్య పుస్తకాల, ఏకరూప దుస్తులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాబట్టి పిల్లలందరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించి అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని, ఎల్లవేళలా సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజన వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి తో కలిసి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి హాజరయ్యారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా సరస్వతీ పూజ నిర్వహించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కలెక్టర్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదువుకోడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందించడమే కాకుండా, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కూడా అందుబాటులోకి తేవడం జరిగిందని.. కాబట్టి అందరూ బాగా చదువుకొని భవిష్యత్ లో గొప్పగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులతో నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోంది, కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని చెప్పారు.బడి బయట పిల్లలు ఎవరూ ఉండొద్దని, అలాంటి వారిని గుర్తించి బడిలో చేర్పించాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా ముందుకు వెళ్లాలని చెప్పారు. విద్యార్థులు నాలెడ్జ్, నైపుణ్యం, వ్యక్తిగత వికాసం ఈ మూడింటి పై దృష్టి సారించాలన్నారు. ఒక అమ్మాయి చదువు ఇంటికి వెలుగు అని, నేడు అన్ని రంగాల్లో బాలికలు ముందున్నారని చెప్పారు.

**కలెక్టర్ల పర్యవేక్షణతోనే పాఠశాలల్లో మెరుగైన విద్య : జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి**

పిల్లలు పౌష్టికాహారం తీసుకుని చక్కగా చదువుకోవాలని జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే బాగా చదువుకోవాలని, ఈ వయసు మళ్లీ తిరిగి రాదని సూచించారు. విద్యా రంగం పై కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్లే ఈ రోజు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందని చెప్పారు. ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. పిల్లలు గొప్పగా ఎదిగి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. పదో తరగతి లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాతో సత్కరించారు.అంతకుముందు కలెక్టర్ తాడిపర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమం లో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్.డి.ఓ పద్మావతి, మునిసిపల్ కమీషనర్, ఎంపీపీ కిచ్చారెడ్డి, మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, తహసీల్దార్, ప్రిన్సిపాల్ ఉమాదేవి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ట్యాప్ కనెక్షన్ డేటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలి : ఎంపీడీవో కృష్ణయ్య



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మిషన్ భగీరథ ట్యాప్ కనెక్షన్ సర్వే లో భాగంగా లబ్ధిదారుల వివరాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు బుధవారం మండల పరిధిలోని గౌరారం, నడిగడ్డ, తాళ్ళపల్లి, కార్వాంగా తదితర గ్రామాలలో నమోదు ప్రక్రియను పరిశీలించారు అదేవిధంగా మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల పూర్తి చేసిన పనులను పరిశీలించారు, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులు సక్రమంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు తాళ్లపల్లి గ్రామంలో క్రమం తప్పకుండ పారిశుధ్య పనులకు రావాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు నడిగడ్డ, తాళ్లపల్లి నర్సరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అచ్చంపేటలో ఘనంగా ఎంపీ మల్లురవి విజయోత్సవ ర్యాలీ

## -హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన తర్వాత మొదటిసారిగా అచ్చంపేటకు వస్తున్న సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని క్యాంప్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీకి నియోజక వర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు యూత్ కాంగ్రెస్ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని గజమాలతో సత్కరిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ సభలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి. డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ తనను ఇన్ని సంవత్సరాలుగా ఆదరిస్తూ ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో అందించిన నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్ సభ లో తన వంతు కృషి చేసి నాగర్ కర్నూల్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ.అచ్చంపేట కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ రాజేందర్. గౌరీ శంకర్. మల్లికార్జున్. కొయ్యల శ్రీనివాసులు.చత్రు నాయక్. వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునుంతల .అమ్రాబాద్ అచ్చంపేట, బల్మూర్,లింగాల, ఉప్పునుంతల, పదర, మండలాలకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు.బుధవారం గండీడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్. టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి ప్రైవేటు కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నామని అన్నారు.అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ బాలయ్య, పిసిసి సభ్యులు నరసింహారావు,ఎంపీడీవో దేవన్న,ఎంఈఓ వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు జనార్దన్, మాజీ సర్పంచులు చంద్రకళ, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన వర్కాల అర్జున్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బుధవారం విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణసాయంగా 3వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని తన అనుచరుల ద్వారా అందజేశారు, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, మండల కో- ఆప్షన్ సభ్యులు రుక్కుద్దీన్, దేవయ్య, రత్నం, కృష్ణ, పరుశరాములు, రమేష్, భాను, రామ్ చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు పి.రేవతి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హరిజన్ చెర్రీ నందు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో జెడ్పి హై స్కూల్ హెడ్ మాస్టర్ ప్రతాప్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం. పి.రేవతి చేతులమీదుగా ప్రారంభించి,విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు.. అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు రేవతి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన, క్వాలిఫైడ్ టీచర్లచే విద్యాబోధన తో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ఉచితంగా చదువు,పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి హై స్కూల్ హెడ్ మాస్టర్ ప్రతాప్ రెడ్డి, స్కూల్ చైర్మన్ సరోజ, ఉపాధ్యాయ బృందం కిషోర్ చంద్ర, నీలవతి, నర్సింహులు ఉన్నారు.

## పాఠ్య పుస్తకాలు దుస్తుల పంపిణీ



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఓబులోని పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో బట్టలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా చదువు పుస్తకాలు మధ్యాహ్న భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యను నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వసంత్, ఏబీవీపీ సురేష్, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో జింక మృతి



**చారకొండ, మేజర్న్యూస్:** మండలకేంద్రంలో బుధవారం తెల్లవారుజామున చారకొండ సమీపంలో ఉన్న ఆడవి నుంచి దారి తప్పి జింక రావడంతో వీది కుక్కలు జింకపై దాడి చేయడంతో మృతి చెందింది. గమనించిన స్థానికులు పోలీసులకు, ఫారెస్ట్ అధికారులకు సమచారం అందించడంతో డీఆర్వో రేణుక, పోలీసులు సంఘటన స్థలానికి వచ్చారు. మృతి చెందిన జింకను పరిశీలించి అక్కడే పంచనామ చేశారు. పోస్టు మార్టం కోసం మండల కేంద్రంలోని పశు వైద్యశాలకు తరలించారు. అక్కడ మండల పశువైద్యాధికారి శివకుమార్ వీఎల్వే షెక్ మదర్ కలిసి పోస్టుమార్టం నిర్వహించారు. వీది కుక్కలు జింకపై దాడి చేసి అవయవాలను పీకుతిన్నట్లు ఆయన తెలిపారు. మృతి చెందిన జింకను ఫారెస్ట్ బీట్ అధికారిని వెంకటరమణకు అందజేశారు. మృతి చెందిన జింకను సమీపంలోని అడవిలో ఖననం చేసినట్లు ఫారెస్ట్ బీట్ అధికారిని వెంకటరమణ తెలిపారు.

# అచ్చంపేట మున్సిపల్ చైర్మెన్ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

### - ఓటింగ్‌కు దూరంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు - ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాధవి





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట మున్సిపాలిటీలో బుధ వారం ఉదయం 11 గంటలకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్‌పై అవిశ్వాస తీర్మా నాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాధవి సమక్షంలో తీర్మానం ప్రవేశ పెట్టగా తీర్మానానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులతో పాటు బీజేపీ కి చెందిన ఒక సభ్యురాలు .బిఅర్ఎస్ కు చెందిన పలువురు సభ్యులతో కలిపి మొత్తం 16 మంది సభ్యులు ఎమ్మెల్యే ఓటుతో కలిపి 17 మంది సభ్యులు చేతులు ఎత్తి ఓటింగ్ లో పాల్గొన్నారు ఓటింగ్ కు దూరంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాధవి ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ గత నెల 25 న చైర్మెన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ కు 13 మంది కౌన్సిలర్లు వినతి పత్రం అందజేశారు అదే నెల 27 న ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అచ్చంపేట ఆర్డీఓ మాధవి ని నియమించారు దీంతో బుదవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడంతో సభ్యుల ఆమోదంతో అవిశ్వాసం నెగ్గినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు బిఅర్ఎస్ పార్టీ అవిశ్వాసానికి మద్దతుగా విప్ జారీ చేస్తున్నామని మంగళవారం 12 గంటలకు ఎన్నికల అధికారికి సమర్పించారు విప్ జారీ చేసి 24 గంటలు కాకపోవడం వలన విప్ అమలు కాలేదని తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్. డిటి రాములు. మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పిల్లలకు దుస్తులు, పుస్తకాల పంపిణీ



**అమ్రాబాద్ మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము స్కూలు ఓపెనింగ్ మొదటి రోజే పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పిల్లలకు అందే విధంగా తయారు చేయించి చరిత్రలో ఇది మొట్టమొదటిసారి అమ్రాబాద్ మండలంలోని అన్నిగవర్నమెంట్ స్కూల్లో చదివే పిల్లలకు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పిల్లలని గవర్నమెంట్ స్కూల్ వైపు మళ్ళించే విధంగా పేద మధ్య తరగతి వారు ప్రైవేట్ స్కూళ్లలో చదవాలంటే వాళ్లకు ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉంటారు అందుకనే గవర్నమెంట్ స్కూళ్లలో చేర్పించండి మంచి భవిష్యత్తును కూడా అందిస్తామని ఎంఈఓ బాలకిషన్ స్కూల్లో పాఠ్యపుస్తకాలను అందరి కి పాఠ్యపుస్తకాలు అందే విధంగా పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఏపీఎం రామ్ రెడ్డి అన్ని స్కూళ్ల హెడ్మాస్టర్లు టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

### - జిల్లా లేబర్ ఆఫీసర్ షఫీయోద్దీన్




**లింగాల,మేజర్ న్యూస్:** సమాజాన్ని పట్టి పీడిస్తున్న బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు నిర్మూలిస్తూ బాలల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా లేబర్ ఆఫీసర్ షఫియోద్దీన్ అన్నారు. కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సౌజన్యం తో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా లింగాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లలతో పనులు చేయించుకుంటే చట్టరిత్యా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ లక్ష రూపాయల జరిమానాతో పాటు శిక్ష కూడా పడుతుందని తెలిపారు. అదేవిధంగా బాల్య వివాహాలు చేస్తే 20 వేలతో పాటు సంవత్సరం జైలుశిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. బాలికలను వేధిస్తే జరిమానాతో పాటు ఫోక్సో చట్టం ప్రకారం ఏడు సంవత్సరాల జైలుశిక్ష ఉంటుంది.ఆడపిల్లలపై లైంగిక వేధింపులు, ఆత్మహత్యలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల్యం పిల్లలకు దక్కే విధంగా చూడాలని అన్నారు. డిసిపిఓ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ బడి బయట పిల్లలను బడిలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శేఖర్ కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, శ్రీనివాసులు, జాకీర్ హుస్సేన్, చైల్డ్ లైన్ ప్రమీల, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితులు ఇద్దరికీ యావజ్జీవ కారాగార శిక్షతో పాటు జరిమానా విధించిన జిల్లా కోర్టు

**నారాయణపేట, మేజర్ న్యూస్:** హత్యా నేరం రుజువైనందున నేరస్తులు ఇద్దరికీ యావజ్జీవ కారాగార శిక్షతోపాటు 10,000/- రూ. చొప్పున జరిమానా విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ బుధవారం రోజు తీర్పు ఇవ్వడం జరిగింది. కోస్గి మండలంలోని బల్వన్ పల్లి గ్రామానికి చెందిన మృతుని అన్న దండు సత్యప్ప ఫిర్యాదు మేరకు తమ్ముడైన దండు రాజు(30) 2022 ఏప్రిల్ 21న రాత్రి ఊరిలో వీధి నాటకం ఆడుతుండగా మరుసాటి రోజున తెల్లవారుజామున వీధి నాటకం దగ్గర నుండి ఇంటికి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లడం జరిగింది. ఆ తర్వాత ఉదయం ఆరు గంటల సమయంలో తన తమ్ముడు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి పొలంలో గల పంప్ హౌస్ దగ్గర ఉండగా వారి కులస్తులైన బురుజుకాడ అంజిలమ్మ ఆమె అత్త బిరుజుకాడ గోవిందమ్మ అనే ఇద్దరు మహిళలు దండు రాజుని కట్టెలతో కొట్టుచుండగా మృతుని అన్న అక్కడికి వెళ్లి ఎందుకు మా తమ్ముడు ని కొట్టుతున్నారని అడగగా వారు మీ తమ్ముడు మా ఇంటికి వచ్చి తలుపులు ఊడదీసి ఇంట్లో పడుకున్న మా అమ్మాయిని బలాత్కారం చేయుటకు ప్రయత్నించడని, ఆ అమ్మాయి తప్పించుకుని వెళ్లి నాటకం దగ్గర ఉన్న వారికి చెప్పగా వారు రాజును కట్టేలతో కొట్టినందున గాయపడిన రాజును కోస్గి కి తీసుకెళ్ళి ప్రథమ చికిత్స చేయించి గ్రామంలో ఉండగా రాత్రి భోజనం చేసుకొని పడుకున్నారు. 2022 ఏప్రిల్ 23న ఉదయం 6:00 గంటలకు చనిపోయినాడు అనే ఫిర్యాదు పై అప్పటి కొస్గి ఎస్ ఐ జగదీశ్వర్ ఎఫ్ఐఆర్ నమోదు చేయగా అప్పటి సిఐ జనార్ధన్ తదుపరి ఇన్వెస్టిగేషన్ ప్రారంభించి నేరస్తులపై కోర్టులో చార్జ్ సీటు వేయగా ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్ 15 మందిని సాక్షులను విచారించి వాదనలు వినిపించినారు. ప్రస్తుత కోస్గి ఎస్సై , సిఐ సోమ నర్సయ్య ఆదేశాల మేరకు ఏఎస్ఐ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ కోర్టు డ్యూటీ ఆఫీసర్ విజయ్ కుమార్ లు సాక్షులను క్రమ పద్ధతిలో కోర్టులో ప్రవేశపెట్టినారు. నిందితుల పై నేరము నిరూపణ అయినందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి నేరస్తులకు శిక్ష ఖరారు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మాట్లాడుతూ... నిందితులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను పబ్లిక్ ప్రాసిక్యూటర్ లను ఎస్పీ అభినందించి త్వరలో వారికి రివార్డు ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత దుస్తులు, పుస్తకాలు, పంపిణీ చేసిన ఎంపీటీసీ కిష్టాన్న



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం, పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేసిన ఎంపీటీసీ కిష్టన్న, వైసీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ మాట్లాడుతూ పి ఎమ్ శ్రీ ఎన్నిక కావడం జరిగింది. అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఒకేషనల్, వృత్తి విద్య కోర్సులు ప్రారంభించబడతాయి. అదేవిధంగా గణితం, సైన్స్, సోషల్, మాథ్స్, ల్యాబ్స్ ఏర్పాటు చేయబడతాయి. దీనివల్ల పి ఎం శ్రీ ఎన్నిక కావడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు , చాలావరకు సహా పాఠ్యాంశాలలో ముందుండే అవకాశం ఉంటుంది అని సుమన్ మహారాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ నీలి రాధ, దత్త ప్రసాద్, పి. సునీత, సోమనాథ్, అతీక్ ఫాతిమా పి. సునీత, ఎల్లప్ప, రామచంద్రయ్య, అనిల్ కుమార్, రవికుమార్ ,స్వామి, శ్యాంప్రసాద్ ,అంజనమ్మ, ఎంఆర్ఎఫ్ శ్రీనివాస్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేతో ఆత్మరక్షణ : జిల్లా ఎస్పీ



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో కరాటే మాస్టర్ అశోక్ చేత గత నాలుగు సంవత్సరాల నుండి కరాటేలో శిక్షణ తీసుకున్న నలుగురు విద్యార్థులకు ఆరాధ్య, అభిలాష్, నితిన్, వరుణ్ తేజ లకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విద్యార్థులకు ఎస్పీ యోగేష్ గౌతమ్ బ్లాక్ బెల్ట్ లను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను అభినందించి కరాటే ఆత్మరక్షణకు ఎంతో అవసరమని శారీరకంగా దృఢంగా ఉండడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు కరేటతో పాటు చదువు కూడా బాగా చదువుకోని చదువులో రాణించాలని తెలిపారు. విద్యార్థులకు కరటేలో శిక్షణ ఇచ్చిన అశోక్ మాస్టర్ ను విద్యార్థుల తల్లిదండ్రులను ఎస్పీ అభినందించారు.

## విద్యార్థులకు యూనిఫాం బుక్కుల పంపిణీ



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం పరిధిలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు ప్రైమరీ స్కూల్ ఎస్సీ కాలని నందు బుధవారం విద్యార్థినీ విద్యార్థులకు బడి బాట కార్యక్రమం లో భాగంగా యూనిఫాం బుక్కు లను మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ స్కూల్స్ లోని విద్యార్థులకు యూనిఫాం బుక్కు లను సిద్ధం చేసి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి సత్యబాబు, అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్ ,కౌన్సిలర్ యస్ రాణెమ్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాములు దయాళ్ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు నళిని, శర్మ, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడికి ఘన నివాళి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండలం బల్గేర గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు 5వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విగ్రహం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు సతీమణి భువనేశ్వరి, తమ్ముడు మాజీ రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి లు బాసు శ్యామల, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు,కౌన్సిలర్ మురళి , మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మండలం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భీమ్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, వారి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించండి



**ఐజ, మేజర్‌న్యూస్:** అయిజ మునిసిపాలిటి నందు విధులు నిర్వర్తిస్తున్న ఔట్సోర్సింగ్ బిల్ కలెక్టర్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు బుధవారం మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా మునిసిపాలిటీ లో చాలిచాలని జీతాలతో అప్పులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నమని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన మా జీవితాలు మారడం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మమ్ములను ఆదుకోవాలని వారు వాపోయారు. కార్యక్రమంలో నాగరాజు, మహేంద్ర నాథ్, నరేష్, ఆంజనేయులు, అడివన్న, విరేష్, హర్షవర్ధన్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి : జిల్లా కలెక్టర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు తో కలిసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లాలో నియమించిన టాస్క్ ఫోర్స్ కమిటీతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలతో పని చేయించకుండా వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచేందుకు వివిధ ప్రభుత్వ ఉపాధి, సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ వర్తింప చేయాలన్నారు. ఇప్పటికే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలతో బాల కార్మికులను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించినప్పటికీ ఇంకా బడి బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారందరినీ గుర్తించాలన్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పాన్ ఇండియా రెస్క్యూ రిహాబిలిటేషన్ కార్యక్రమాన్ని జూన్ 1 నుంచి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు ఈనెల 30 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాల కార్మికులను ఆ ఊబిలో నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, యువత కూడా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. 2023లో జిల్లాలో 132 మంది బాల కార్మికులను, ఈ ఏడాది ఇప్పటిదాకా 85 మందిని గుర్తించి బడిలో చేర్పించినట్లు తెలిపారు. బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం ఎవరైనా 14 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే సంబంధిత యజమానులకు మూడు సంవత్సరముల వరకు జైలు శిక్ష, లేదా రూ. 20 వేల నుంచి రూ.50 వేల వరకు జరిమానా లేదా రెండు విధించవచ్చని తెలిపారు. ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే 1098 చైల్డ్ లైన్ నెంబర్ కి ఫోన్ చేసి తెలుపవచ్చు అన్నారు. ప్రస్తుతం బడిబాట కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నందున ఇంటింటికి తిరిగి పిల్లలు బడిలో చదువుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ముద్రించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీ. డబ్ల్యు. ఓ. సుధారాణి, డి.ఎం.హెచ్. ఓ. డాక్టర్. శశికళ, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకటరమణ, సి. డబ్ల్యూ. సి. చైర్మన్ సహదేవుడు, డి. సి. పి. ఓ. నరసింహా, సెక్టోరియల్ అధికారిని ఎస్తేరు రాణి, పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి.ఉదయకుమార్



**వంగూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవితో కలిసి ఆయన బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా కలెక్టర్ ఉదయ్ కుమార్ సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా అన్ని వసతులతో కూడుకున్న ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రజలందరి ఆస్తి అని వాటిని అందరూ సంరక్షించుకోవాలని కోరారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా పాఠశాలను అభివృద్ధి పరచుకోవడం పట్ల ఆయన అభినందించారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన నూతన భవన ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి ఎంపీపీ భీమమ్మ డీఈవో గోవిందరాజులు తాసిల్దార్ కిరణ్మయి ఎంపీడీవో విజయ భాస్కర్ ఎంఈఓ శంకర్ నాయక్ ప్రధానోపాధ్యాయులు లింగమయ్య మురలీధర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిల్లలతో పని నేరం- విద్య పిల్లల హక్కు : జడ్పీ చైర్మన్ సరిత



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని బుడమోర్స్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల నందు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రపంచ బాల కార్మిక దినోత్సవం సందర్భంగా ఎం.వి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో సరితమ్మ హాజరై ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. వద్దు మాకు పెళ్ళి బడికే పోతాం,పిల్లలతో పని నేరం- గోడ పోస్టర్లు జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ చేతులమీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన, క్వాలిఫైడ్ టీచర్లచే విద్యాబోధన తో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ఉచితంగా చదువు,పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నాగ శిరోమణి, ఎంఇఓ నర్సింహులు, ప్రధానోపాధ్యాయులు రవీంద్ర స్వామి, ఎంపిడిఓ రమేష్, ఎం.వి ఫౌండేషన్ సభ్యులు హన్మిరెడ్డి,మండల కో ఆర్డినేటర్లు టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాలను సందర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బడిబాట కార్యక్రమం లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాలను అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ సందర్శించారు. జిల్లాలోని ప్రథమ పాఠశాల ఇదేనని, వెంటనే తగినన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారులను తయారు చేసిన పాఠశాల ఇదేనని, గొప్ప గొప్పోళ్ళు చదివిన ఈ పాఠశాలను బాగు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను కలిసి పాఠశాలను పరిశీలించారు. అనంతరం ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాకే ఉన్న తెచ్చిన వనపర్తి ప్రభుత్వ పాఠశాల అని, ఇక్కడ చదివిన ఎంతోమంది విద్యార్థులు ముఖ్యమంత్రి స్థాయి నుండి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలయ్యారని, వివిధ ఉన్నత ఉద్యోగస్తులు, దేశ విదేశాలలో పనిచేస్తున్నారని, అలాంటి వారు చదివిన ఈ పాఠశాలలో చదివే పిల్లలకు సౌకర్యాలు సరిగా లేవని, ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించిన పాఠశాల కూడా ఇదేనని ఆయన గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి పాఠశాల బాగుకోసం కోటి రూపాయలు ప్రకటించారు కానీ ఇంతవరకు పూర్తిస్థాయిలో పనులు కాలేదని వెంటనే ఆ డబ్బులను వెచ్చించి పాఠశాల ను బాగు చేయాలని, జిల్లాలోని ఈ పెద్ద పాఠశాలను బాగు చేయకుంటే మిగతా పాఠశాలలను ఎలా బాగు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నాడని, కనుక వెంటనే ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలను బాగు చేసి తగిన సౌకర్యాలు కల్పించాలని, జిల్లాలోని పాఠశాలలను వెంటనే బాగుపరిచి విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లను ఆయన కోరారు.

## నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పంజుగుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు, ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని మండిపడ్డారు, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, ఉపాధ్యాయుల కొరత లేకుండా ప్రతి పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని కోరారు, విద్యా వ్యవస్థను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, ఎంపీపీ మనోహర, ఎంపీడీవో వెంకట రాములు, ఎంఈఓ బాసు నాయక్, నాయకులు బృంగి ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, భూపతి రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య



**వనపర్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య సందర్శించారు .ఈ సందర్భంగా యాదయ్య బడిబాట ప్రోగ్రామ్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ బడి బయట ఉన్న పిల్లలందరినీ స్కూల్లో చేర్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి సక్రమంగా చదివే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. అంతేకాకుండా మిషన్ భగీరథ సర్వే కార్యక్రమాన్ని కూడా సందర్శించి సర్వే త్వరగా కంప్లీట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘువ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గణేష్, పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్ర, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ప్రచారం



**వీపనగండ్ల. మేజర్‌న్యూస్:** ప్రయివేట్ పాఠశాలల ప్రచారాన్ని తలపించేలా వీపనగండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామంలో తమ పాఠశాల ఆవశ్యకతను వివరిస్తూ బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారు. తమ పాఠశాలలో అమలావుతున్న విధానాన్ని బ్యానర్లో వివరిస్తూ స్థానిక పాఠశాలల్లోనే తమ పిల్లలను చదించాలని ఎచ్ఎం శ్రీనివాసరెడ్డి. ఉపాధ్యాయులు బడిబాటలో భాగంగా వివరిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఈ విధంగా ప్రచారం చేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యేకు ఘనస్వాగతం



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి బుధవారం విచ్చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డికి కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు ఎం రాఘవేందర్రెడ్డి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి

### - రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో పేద ధనిక, అనే తారతమ్యం లేకుండా చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలో తాను పుట్టి పెరిగిన ఊరు జయన్న తిరుమలాపురం కావడంతో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల తిరుమలాపురం గ్రామానికి మొదట హాజరయ్యారు, మున్ననూరు తాడిపర్తి గోపాలపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహాజరై ఆయన మాట్లాడుతూ కొద్దిగా గొప్ప ఆర్థిక స్తోమత ఉన్నవారు తమ పిల్లలను ఆంగ్ల మాధ్యమంలో ప్రైవేటు పాఠశాలలో చదివిస్తారని పేద కుటుంబం వారు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో నే చదివిస్తారని అన్నారు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా వాటిలో క్రమంగా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడుతూ అన్ని మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలలకు కల్పించి కార్పొరేటర్ స్థాయి విద్యను పేద పిల్లలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు మండల పరిధిలోని జయన్న తిరుమలాపురంలో ప్రస్తుతం ఉన్న పాఠశాలకు అదనంగా మరో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం చేయిస్తానని కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు తిరుమలాపురం గ్రామంలో పెద్ద కార్పోరేట్ స్థాయి పాఠశాలను నిర్మించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను చేపడతానని అన్నారు గ్రామంలో మరో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు ఏకరూప దుస్తులు అందజేశారు అదేవిధంగా గోపాలపేట మున్ననూరు తాడిపర్తి పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ అందజేశారు 100 మంది కౌరవుల పేర్లను కుక్క తిప్పకుండా సునాయసంగా చెప్పి అందరిని ఆశ్చర్యపరిచింది ఏకధాటిగా చెప్పడంతో తిరుమలాపురం గ్రామానికి చెందిన నాలుగో తరగతి విద్యార్థిని నయోమి ని మెచ్చుకొని అమ్మాయిని చిన్నారెడ్డి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంద భార్గవి అదనపు కలెక్టర్ ఎం నగేష్ పంచాయతీరాజ్ ఈ ఈ మల్లయ్య ఎంఈఓ శ్రీనివాస్ పాటు గౌడ్ ఎంపీడీవో శంకర్ తాసిల్దార్ శ్రీనివాసులు హెచ్ఎం లు రమాకాంత్ జి శ్రీనివాస్ శ్రీనివాస్ ఫిజికల్ టీచర్ సురేందర్ రెడ్డి తదితరులున్నారు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు



**బాలానగర్ మేజర్‌న్యూస్:** బాలానగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడిగుట్ట శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలను బాలానగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. శంకర్‌నాయక్ స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేయించి సన్మానించి శంకర్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తను మండల అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాక పార్టీ అన్ని విధాలుగా ముందుకు వెళ్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. తన జన్మదిన వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, సన్మానించిన ప్రతి ఒక్కరికి మామిడి గుట్ట శంకర్ నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అర్హులైన పేదలందరికీ ఉచిత కరెంటు బిల్లులు మాఫీ చెయ్యాలి

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలు అర్హులైన పేదలందరికీ ఉచిత కరెంటు బిల్లులు మాఫీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు బుధవారం తెలకపల్లి మండల కేంద్రంలోని చైతన్య భారతి పాఠశాలలో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు హామీ అన్ని చోట్ల అమలు కావడం లేదని అన్నారు అర్హులైన నిరుపేదలకు జీరో బిల్లులు ఇవ్వకుండా అధిక మొత్తంలో బిల్లులు వేయడం వలన పేద ప్రజలు అధిక బిల్లులు కట్టలేక నాన్న ఇబ్బందుల్లో గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అర్హత ఉన్న నిరుపేదలకు జీరో బిల్లు రావడంలేదని విద్యుత్ అధికారుల ను అడగగా ఆన్లైన్లోనే సమస్యల వలన జీరో బిల్లు రావట్లేదని ప్రభుత్వమే ఇవ్వాలని అంటున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోనే ఉచిత విద్యుత్తు అమలు కాకపోవడమే శోచనీయమన్నారు ఆన్లైన్ సమస్యలు సవరించి విద్యుత్ అధికారులకు సరైన సూచనలు ఇచ్చి నిరుపేదలందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేయకపోతే మండల విద్యుత్ ఏ ఈ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు రాబోయే రోజుల్లో భూ పోరాటాలు ఇండ్ల సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నందిపేట భాస్కర్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గోపాస్ లక్ష్మణ్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ గౌడ్ మండల కమిటీ సభ్యులు రామకృష్ణ జగదీష్ బాబు కొంగరి కాశన్న గోరటి కాశన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ : ఎంపీడీవో ఇసాక్ హుసేన్



**చారకొండ, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీడీవో ఇసాక్ హుసేన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు ఎంపీడీవో ఇసాక్ హుసేన్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని కరాల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందజేస్తుందని అన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో మౌళిక వసతులను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం యాదగిరి, పంచాయతీ కార్యదర్శి గణేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రైట్ స్టార్స్ గ్రామర్ స్కూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల కేంద్రంలో బుధవారం అల్ రసూల్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ నూతన బ్రైట్ స్టార్స్ గ్రామర్ స్కూల్ పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారింభించారు, కరెస్పాండంట్ బిలాల్ ఉర్ రహ్మాన్ రాయిచూరి మాట్లాడుతూ... మా పాఠశాలలో ఇంగ్లీషు మీడియం విద్యతో పాటు కంప్యూటర్ విద్య మరియు ప్లే-వే పద్ధతి ద్వారా పిల్లలకు జ్ఞానాన్ని అందించడానికి చాలా ప్రజాదరణ పొందిన విధానం అని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఖతీజా తల్లితండ్రులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మక్తల్ మండల కేంద్రంలో కొత్త విద్య విదానంతో పాటు అన్ని వసతులు కల్పిస్తూ అనుభవజ్ఞులు కలిగినా ఉపాధ్యాయుల చేత గుణాత్మక విద్య అందిస్తాము అని తెలిపారు ఈకార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం హబీబ్ ఉర్ రహ్మాన్ రాయిచూరి,ఖలీల్ ఉర్ రహ్మాన్ రాయిచూరి,ఫజల్ ఉర్ రహ్మాన్ రాయిచూరి,షఫీ ఉర్ రహ్మాన్ రాయిచూరి,ఈ కార్యక్రమంలో అన్వార్ హుసైన్ కౌన్సర్, కోళ్ల వెంకటేష్ ,రహీమ్ పటేల్, శాలం బస్రవి ,అడ్వైజర్ డాక్టర్ బషీర్ అహ్మద్ ,ప్రిన్సిపాల్ ఖమర్ జహాన్ వైస్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ రఫీ ఖాజీ షుజాజుద్దీన్ రహ్మాని ,మొహమ్మద్ ఇసాక్,అబ్దుల్ రహీం, ఉపాధ్యాయ బృందం మరియు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం మున్సిపల్ చైర్మన్ సత్యం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్స్ పంపిణీ చేయడం జరిగింది, విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు నసీమా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు, ఉన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ




**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హిందూపూర్ లోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో జానయ్య ప్రధానోపాధ్యాయులు అధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు మరియు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, ఆర్థిక పరిస్థితుల ప్రభావం వల్ల కొంతమంది పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా చదువుకు దూరమవుతూ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నారు. కాబట్టి బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామన్న, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, మీరా, శివరాజ్ పాటిల్, వైస్ ఎంపీపీ ఈశ్వర్ పాటిల్, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఏపిఎం బస్వరాజ్, సిద్ది లింగారెడ్డి,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన జి. చిన్నారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ఘనపూర్ మండలం సోలిపూర్ గ్రామానికి చెందిన మహేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు. అక్కడే ఉన్న వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. మృతుని కుటుంబ సభ్యులకు మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హాస్పిటల్ సిబ్బందితో సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి మృతదేహాన్ని అంబులెన్స్ లో మృతుని సొంత గ్రామానికి తరలించారు. చిన్నారెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# గృహజ్యోతి బిల్లులు రానివారు భయపడకండి
## - ఎంపీడీఓ మోహన్ లాల్



**అమ్రాబాద్, మేజర్ న్యూస్ :** గృహజ్యోతిపథకం కింద జీరో బిల్లులు రాని వారు భయపడవద్దని ఎంపీడీఓ మోహన్ లాల్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో చాలా మంది అర్హత ఉండి జీరో బిల్లులు రాక ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని, అలాంటి వారికి త్వరలో మార్గదర్శకాలు అందిస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున మే నెల వరకు పెండింగ్ లో ఉన్న బిల్లులు తప్పనిసరిగా అందరూ కట్టాలని, జూన్ నెల నుండి జీరో బిల్లులు వస్తాయని తెలిపారు. అర్హత ఉండి 200 యూనిట్ల కంటే తక్కువ కరెంట్ వినియోగం ఉన్న వారు జీరో బిల్ అందక పోతే త్వరలో ప్రజాపాలన దరఖాస్తు ఎడిట్ స్క్రీన్ రాగానే సవరిస్తామని తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చాటింపు వేయించి ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు. చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రజలు ఎవరు భయపడొద్దని ఆయన సూచించారు.

# విరిగిన స్తంభం తప్పిన ప్రమాదం

**గండీడ్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అంచన్ పల్లి గ్రామ సమీపంలో 167 జాతీయ రహదారి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి మట్టిని చదును చేస్తున్న రోడ్డు రోలర్ పక్కనే ఉన్న స్తంభాన్ని ఢీకొట్టడంతో జాతీయ రహదారిపై స్తంభం విరిగి రోడ్డుపై వైర్లు పడడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులు అప్రమత్తమై సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసిన స్పందించకపోవడంతో అర్ధగంట వరకు వాహనాలు స్తంభించిపోయాయి.

# సమస్యలతో ప్రారంభమైన విద్యా సంవత్సరం

## - ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం..! - జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరామ్, రమేష్, గోపాలకృష్ణ



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ,ఉపాధ్యాయులు లేక పోవడంతో పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులకు పాఠాలు ఎవరు బోధించాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరామ్, రమేష్, గోపాలకృష్ణ ప్రశ్నించారు. విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు బుధవారం జిల్లా విద్యాశాఖ డైరెక్టర్ అసిస్టెంట్ విజయలక్ష్మికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం ఆగ మేఘాల మీద యూనిఫామ్ ను సరఫరా చేసి కుట్టించారని, అది కూడా ఒక జత మాత్రమే అందుబాటులో ఉందని రెండో జతను తక్షణమే తెప్పించి కుట్టించి విద్యార్థులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం కూడా పాఠ్యపుస్తకాలు 70 శాతం మంది విద్యార్థులకు మాత్రమే అందుబాటులో ఉండే విధంగా ఉన్నాయని , మిగతా 30% విద్యార్థులకు పాత పాఠ్యపుస్తకాలను అందించే ప్రయత్నం చేస్తున్నారని ఇది తగదని వారు విమర్శించారు. తక్షణమే కొత్త పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందరికీ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. 2024 25 విద్యా సంవత్సరం బుధవారం నుండి ప్రారంభం అయిందని సమస్యల వలయంలో విద్యా సంవత్సరం ప్రారంభం అవడం జరిగిందని వారు తెలిపారు. మన ఊరు మనబడి పేరుతో కనీస మౌలిక వసతులను కల్పించాలనే ఉద్దేశంతో జరుగుతున్న పనులు నాసిరకంగా , నత్తనడకగా సాగుతున్నాయని, వెంటనే నాణ్యమైన పనులను మరమ్మత్తులను త్వరగా పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని , అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్, బెల్ట్, షూ, టై లాంటి వస్తువులను అమ్ముతున్న పాఠశాలల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేని పాఠశాలలను రద్దు చేయాలని, ఇటీవల కాలంలో కొత్తగా రెండు కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు అనుమతి లేకుండా అడ్మిషన్లు గత మూడు నెలల నుంచి చేర్పిస్తున్నారని ఆరోపించారు. వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, విద్య హక్కు చట్ట ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25% సీట్లను ఉచితంగా ఇవ్వాలన్న నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేసి సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లక్ష్మీ నారాయణ , మైబూసి తదితరులు పాల్గొన్నారు.

# కొండూరు, పెంట్లవెల్లి మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం

## - రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ గురుకుల సీట్లు పొందిన విద్యార్థులకు ప్రోత్సాహంగా సన్మానం



**పెంట్లవెల్లి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతాని కై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కొండూరు.పెంట్లవెల్లి మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా కొండూరు ప్రైమరీ.హైస్కూల్. ఉపాధ్యాయులు.విద్యార్థులతో కలిసి గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని నినదిస్తూ ప్రజలను చైతన్య పరిచారు.అనంతరం గ్రామ పంచాయితీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ మరియు రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ లు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాపితంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్ మరియు టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు కొండూరు గ్రామాన్ని ఎంపిక చేయడం శుభసూచికమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తమవంతు కృషిచేస్తామని స్పష్టం చేశారు.గురుకుల పాటశాలలకు ధీటుగా విధ్యానందించి దానికి కావలసిన మౌలిక వసతుల కల్పనకు జూపల్లి కృషి చేస్తున్నారని విద్యార్థులు గ్రామ పాఠశాలలోనే చేర్పించేందుకు తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు.10 వ తరగతి పూర్తయి గురుకుల పాఠశాలలో సీట్లు పొందిన విద్యార్థిని విద్యార్థులకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు అనంతరం ఉపాధ్యాయుల.అంగన్వాడీ టీచర్ల తో కలిసి పాఠశాల బోలోపేతానికి చేయాల్సిన అంశాలపై గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు చర్చించారు.పెంట్లవెల్లి ప్రభుత్వ బాలుర పాఠశాల ఊపాధ్యాయులు నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలను ప్రజాప్రతినిధులు. నాయకులు సందర్శించి పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు నాయకులు నల్లపోతుల కురుమయ్య.పలుస రవి.ఎల్లగౌడ్.కలీల్. నరసింహ.మీనిగ సత్తి.శివ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు నులిపురుగుల నిర్మూలనపై అవగాహన



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది, కే మధుసూదన్ రెడ్డి, పి. నరేంద్రబాబు టి. వరలక్ష్మి , మొదలగువారు గద్వాల అర్బన్ అంగన్వాడీ టీచర్లకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ నెల 20న జిల్లా వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రతి అంగన్వాడి స్కూలు, ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ ,ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1-2 సంవత్సరాలలోపు పిల్లలకు 1/2 ఆల్బెండజోల్ టాబ్లెట్ పొడిచేసి నీటిలో కలిపి తాపాలని, 2-19 సంవత్సరంలోపు పిల్లలకు ఒక టాబ్లెట్ ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి నమిలి మింగమని విద్యార్థులకు సూచించాలని తెలిపారు. ఆల్బెండజోళ్ టాబ్లెట్స్ ను మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత వేసుకోవాలని , విద్యార్థులకు సూచించాలని తెలిపారు. ఈ నెల 20 న ఏదైనా అనివార్య కారణాలవల్ల ఆల్బెండజోల్ మాత్ర వేసుకునకపోతే, మిగిలిన విద్యార్థులకు 27న మోప్ అప్ రౌండ్‌లో వేస్తారని తెలిపారు. సాధారణంగా పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ అనేది చేతులు శుభ్రంగా కడుక్కోకుండా ఆహారం తీసుకోవడం, ఆరుబయట వట్టికాళ్లతో ఆడుకొనుట, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం, అపరిశుభ్ర పరిసరాల వల్ల, నీరు మరియు ఆహారం కలుషితం కావడం వల్ల పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ జరుగుతుందన్నారు. ఈ నులిపురుగుల సంక్రమణ వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకారలోపము, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారము, వీరేచనాలు, బరువు తగ్గడం ,ఆందోళన మొదలగు లక్షణాలు కనిపించవచ్చున్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్స్ అంగన్వాడి టీచర్లు, ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది సూపర్వైజర్లు కమ్యూనిటీ ఆఫీసర్లు హనుమంతు నర్సింలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం -ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఉప్పునుంతలలో ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలబాలికలు అందరూ కూడా పనుల్లో చేరకుండా పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుకోవాలని పిలుపునిచ్చారు. బాలల విద్యాహక్కు, రక్షణ హక్కు, పాల్గొనే హక్కు, అభివృద్ధి హక్కులను కాపాడటం ప్రభుత్వం, సమాజంలోని వ్యక్తుల అందరి సమిష్టి బాధ్యత అని తెలియజేశారు. బాలలను పనిలో పెట్టుకోవడం నేరము. వారు శారీరకంగా మానసికంగా ఎదుగుతూ భవిష్యత్తుకు కావలసిన నైపుణ్యాలు పొందడానికి విద్యాలయాల్లో సరైన మౌళిక వసతులు అందుబాటులో ఉంచాలి. చదువు ద్వారానే జ్ఞానం, నైతిక విలువలు పొంది ఉత్తమ పౌరులుగా బాలలు తీర్చిదిద్దబడుతారు. కాబట్టి బడి ఈడు పిల్లలు అందరూ బడిలో చేరేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు స్వాగతం పలికారు అనంతరం పాఠ్య పుస్తకాలు అందజేశారు.

# ఎమ్మెల్సీగా గెలుపొందిన నవీన్ కుమార్ రెడ్డినీ సన్మానించిన దేవరకద్ర వైస్ ఎంపీపీ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్సీగా గెలుపొందిన నవీన్ కుమార్ రెడ్డిని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, దేవరకద్ర మండల వైస్ ఎంపీపీ కౌకుంట్ల తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి ఘనంగా నవీన్ కుమార్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర, కౌకుంట్ల, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన : ఎంపీ



**పదర, మేజర్‌న్యూస్:** పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం నాడు నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎంపీ మల్లు రవికి పూర్ణకుంభంతో ఆలయ ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి కాలువతో సత్కరించారు, అంతకంటే ముందు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఎంపీ డాక్టర్ మల్లు రవి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు, నాగర్‌కర్నూల్ ఎంపీగా గెలుపొందడంతో బుధవారం నాడు మద్దిమడుగు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కను తీర్చుకున్నారు, అనంతరం అచ్చంపేటలో జరిగే విజయోత్సవరాలకి బయలుదేరి వెళ్లారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పదర మండల అధ్యక్షులు రామలింగయ్య యాదవ్, మాజీ అధ్యక్షులు బుచ్చయ్య, నాయకులు నాసరయ్య ఆలయ కార్య నిర్వాహణాధికారి రంగాచారి, సీనియర్ అసిస్టెంట్ జయపాల్ రెడ్డి, ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం



**చిన్నంబావి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమములో భాగంగా ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్గొండ, అమ్మాయిపల్లి, దగడపల్లి, పెద్దదగడ పాఠశాలలు పునఃప్రారంభం అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు పంపిణి చేయడం జరిగింది. మండల స్పెషల్ ఆఫీసర్ అయిన డివిజనల్ పంచాయతీ అధికారి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులను గురించి ప్రయివేటు పాఠశాలకు వెళుతున్న స్నేహితులకు తెలియజేసి వారిని కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విదంగా కృషి చేయాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. రమణ రావు మరియు వనపర్తి డిపిఎల్ఓ గ్రామ పంచాయతీ సెక్రటరీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తెదేపా నాయకుల సంబరాలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెదేపా నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణం స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోనీ జాతీయ రహదారిపై బాణాసంచా కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. తెలంగాణలో కూడా టిడిపి బలపడనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజి శేఖర్ కరుణాకర్ రెడ్డి సిరాజ్ ఆచారి గంజి కృష్ణ కమ్మరి భాస్కర్ అశోక్ రెడ్డి నిరంజన్ శ్రీనివాసులు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోడ్ ముగిసింది కళాశాలలు ఏర్పాటు చేయండి : పియు జెఎసి చైర్మన్ బత్తిని రామ్

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో లా మరియు ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు కోసం బుధవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని పీజీ కళాశాల ముందు నిర్వహించారు. బత్తిని రాము మాట్లాడుతూ,ఉమ్మడి పాలమూరు జిల్లా విద్యాపరంగా తలమానికంగా ఉన్నటువంటి పాలమూరు యూనివర్సిటీ లో లా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని ఎన్నికలకు ముందు విద్యార్థులు వివిధ రూపాలలో కళాశాలల ప్రాధాన్యతను గురించి ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్పందించిన ప్రభుత్వం కళాశాలల ఏర్పాటు కోసం కావలసిన అవసరాలను రూపొందించి ప్రతిపాదనలు కోరిందని ,అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు యోన్నం శ్రీనివాస్ రెడ్డి కూడా కళాశాలలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.కానీ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ కళాశాలను ప్రక్రియ ఎలాంటి ముందడుగు పడటం లేదు కావున స్థానిక ఎమ్మెల్యే గారు, విశ్వవిద్యాలయ అధికారులు,ప్రభుత్వ పెద్దలు తక్షణమే ఏర్పాటు చేసే విధంగా దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ పియు అధ్యక్షుడు మీసాల గణేష్ మాదిగ, విద్యార్థి నాయకులు కిందిగేరి వెంకట్,శ్రీనివాస్ మాదిగ ,భాస్కర్, హరిచంద్ర ,అజీమ్, శ్వేత,శిరీష, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# నర్వ మండలానికి జూనియర్ కాలేజ్.. ప్లే గ్రౌండ్ మంజూరు

## - జూనియర్ కాలేజీకి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నర్వా మేజర్‌న్యూస్:** నర్వ మండల కేంద్రానికి మంజూరైన జూనియర్ కాలేజీ ప్లే గ్రౌండ్ స్థలాన్ని కోసం బుధవారం రోజు ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల రైతులతో మాట్లాడారు అతి త్వరలో జూనియర్ కాలేజీ భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి నర్వ మండలానికి జూనియర్ కాలేజీ గాని, గురుకుల కానీ మరియు ప్లే గ్రౌండ్ లేక విద్యార్థులు చదువుకోలేక అవస్థలు పడుతు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక ప్రైవేట్ కాలేజీలకు ఫీసులు కట్టలేక తల్లిదండ్రుల కష్టాలను గ్రహించి ఇబ్బంది పెట్టలేక మధ్యలో చదువు వదిలేసి కూలి పనులు చేసుకుంటున్న విద్యార్థులను చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిటీ వేసుకుని గతంలో ఉన్న ప్రభుత్వ విద్యాశాఖ మంత్రిని కలిసిన, మరియు బోర్డ్ ఆఫ్ సెక్రెటరీ కి తెలిపిన, గతంలో ఉన్న ఎమ్మెల్యే కు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయింది. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సమస్యలను తెలిపిన వెంటనే విద్యార్థుల భవిష్యత్తును గుర్తుచేసుకొని గవర్నమెంట్ జూనియర్ కాలేజీని మంజూరు చేసినందుకు ఎన్నో సంవత్సరాల కళ ఈ నాటికి నెరవేరిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఫలితంగా, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పుణ్యాన, అదే విధంగా జిల్లా కలెక్టర్ కృషితో ఇన్ని సంవత్సరాలకు నర్వ మండలానికి కలెక్టర్ ఆర్డర్ తో సహా 5 ఎకరాల 25 గుంటల భూమిని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మరియు విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి గ్రౌండ్, అదేవిధంగా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల రెసిడెన్షియల్ స్కూలు కు కూడ ఏడు ఎకరాల భూమి మంజూరు కావడం ఎంతో సంతోషకరమని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఐదు నెలల క్రితం నర్వ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహం, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి తో నర్వ మండల సమస్యలను చర్చించి, అసెంబ్లీలో కూడా రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న ఫలితంగా ఎన్నో సంవత్సరాల కళ ను ఇన్ని రోజులకు నా వంతు కృషి చేసి ఆర్డర్ కాపీ తెచ్చానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషితో పనిచేస్తుందని అదేవిధంగా మన మక్తల్ నియోజకవర్గ లో ఎక్కువ ఎండలు ఉన్న సమయంలో నీటి సమస్య లేకుండా నియోజకవర్గంలో 90 బోర్లు వేయించి నీటి సమస్యను నివారించడం జరిగింది అని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే రోజుల్లో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేసుకుందామని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నో సంవత్సరాల కల ఇన్ని రోజులకు నెరవేరినందుకు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు నర్వ మండల ప్రజలు యువకులు, విద్యార్థులు అదేవిధంగా మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మండల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎస్ చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు అడిగేట్ నిరాజ్, వివేకవర్ధన్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, విజయ్, మహేష్.

## మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలి : జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్

## - నాక్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



**వంగూరు మేజర్‌న్యూస్:** మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్స్ డైరెక్టర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ఎంపీ మల్లు రవి ముఖ్య అతిథిగా విచ్చేసి భవన కార్మికుల కుటుంబాల మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నాక్ సంస్థ ద్వారా మహిళలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. మహిళలు ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకొని కుటుంబాన్ని పిల్లలను చక్కగా సంరక్షించుకోవాలన్నారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ నాక్ సంస్థ ద్వారా ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలన్నారు. నాక్ సంస్థ డైరెక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి నాక్ సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉపాధి కోసం కుట్టుమిషన్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి ఎంపీపీ భీమమ్మ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి లాలు యాదవ్ వేమారెడ్డి పర్వతాలు కృష్ణారెడ్డి భవన కార్మికుల సంఘం అధ్యక్షులు మేస్త్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**లింగాల(బల్మూర్), మేజర్ న్యూస్:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం బాల్మూర్ మండల పరిధిలోని కొండనాగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు,ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలనలో విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలతో కూడిన తల్లులే సభ్యులుగా ఉండే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో మౌలిక పద్ధతుల కల్పన, పాఠశాలలను మానిటరింగ్ చేస్తారని విద్యాభివృద్ధికి కమిటీలు దోహదపడతారని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచి నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడానికి దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నదని అన్నారు. విద్యా సంవత్సరం పాఠశాల పునః ప్రారంభం రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులను పుస్తకాలను, నోటుబుక్కులను పంపిణీ చేయడం శుభ పరిణామం అని అన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను చేరువ చేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సంకల్పంతోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగపరుచుకొని చదువులు రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణ , ఏంఈఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా : ఎంపీడీఓ శ్రీనివాసరావు



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుదని ప్రజలు గ్రహించి తమ పిల్లల భవిష్యత్ కోసం ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని కల్వరాల గ్రామ హరిజనవాడ పిఎస్ పాఠశాలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా పాఠశాలను మామిడి తోరణలు. పూలతో అలంకరించి పాఠశాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు. ఏక రూపాదుస్తులను పంపిణి చేయడం జరిగింది. గ్రామానికి చెందిన యువకుడు కల్వరాల నరసింహ మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాలల అభివృద్ధి కోసం తనవంతు కర్తవ్యంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా నిధులు మంజూరు చేయించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం మంత్రి జూపల్లి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను జూపల్లి దృష్టికీ తీసుకెళ్లి నిధుల మంజూరికోసం విన్నవిస్తానన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ఎచ్ఎం శ్రీనివాసరెడ్డి. ఎచ్ఎంలు శ్రీనివాసులు. చంద్రశేఖర్. పిఎస్ ఎచ్ఎం వెంకటేష్. పంచాయతీ కార్యదర్శి రవికుమార్ అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు. సిఆర్పీ వెంకటేష్ పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యేకు ఘనస్వాగతం



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి బుధవారం విచ్చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డికి రాసాల పల్లె శివారెడ్డి, నాగిరెడ్డి, కౌకుంట్ల మండల జనరల్ సెక్రటరీ వెంకటగిరి గోవర్ధన్ రెడ్డి, వెంకటగిరి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** కానుకుర్తిగ్రామ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకలతోపాటు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు బృందం గ్రామ ఎంపిటిసి బసవరాజు మండల ఎంపీడీవో శ్రీధర్ మండల విద్యాధికారి తోపాటు విద్యార్థి విద్యార్థిని లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మినీ గురుకులలో ప్రవేశము : దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** 2024-25 విద్యా సంవత్సరమునకు తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం యందు 1-5 వ తరగతి వరకు బ్యాక్ లాగ్ ఖాళీలు ఇంగ్లీష్ మీడియం ( ఐబీఎస్‌ఈ సిలబస్ ) లో ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి కె. నాగార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ (రీజియన్)లో మినీ గురుకులం జడ్చర్ల, మినీ గురుకులం గండీడ్, మినీ గురుకులం బిజినేపల్లి, మినీ గురుకులం లింగాల, మినీ గురుకులం అమరాబాద్ కలవు. గిరిజన విద్యార్థినిలకు మాత్రమే అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తులు నేరుగా ఏ మండలములోని విద్యార్థినిలు ఆ మండలములోని పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని, మండలం విద్యార్థినిలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, మండలమునకు సంబంధించిన విద్యార్థినిలు లేనిచో ఇతర మండలము వారికి అవకాశము కల్పించబడుతుందని అన్నారు. లాటరీ పద్ధతిన ఎంపిక జరుగుతుందని ఎంపికైన విద్యార్థినిలకు ఉచిత వసతి, భోజనము నోటు పుస్తకాలు, బెడ్స్, దుస్తులు మొదలగు సౌకర్యాలు కల్పించబడును. దరఖాస్తులు చేసుకొనుటకు చివరి తేది ఈ నెల 20, లాటరీ తీయబడు తేది 23 మరియు కౌన్సిలింగ్ 30న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పై పాటశాల నందు గల ఖాళీలు 1.మినీ గురుకులం జడ్చర్ల %-% 1వ తరగతి- 30, 2వ తరగతి -2 - 3వ తరగతి-0 - 4వ తరగతి-0, 5వ తరగతి-0,మొత్తం-39 మినీ గురుకులం గండీడ్ లో - 1వ తరగతి- 30, 2వ తరగతి-10, 3వ తరగతి-1, 4వ తరగతి-0, 5వ తరగతి- 16, మొత్తం-57 మినీ గురుకులం బిజినేపల్లి లో - 1వ తరగతి- 30, 2వ తరగతి- 5, 3వ తరగతి-0, 4వ తరగతి- 0 , 5వ తరగతి-2, మొత్తం-37 కాగా మినీ గురుకులం లింగాలలో - 1వ తరగతి-30, 2వ తరగతి-12, 3వ తరగతి- 4, 4వ తరగతి-0, 5వ తరగతి-9, మొత్తం-55 మినీ గురుకులం అమ్రాబాద్‌లో - 1వ తరగతి-30, 2వ తరగతి-7, 3వ తరగతి-0, 4వ తరగతి-0, 5వ తరగతి- 10, మొత్తం-47 గలవని అయన తెలిపారు. ఇతర వివరాలకు జడ్చర్ల సెల్ నెం: 9491030260, బిజినేపల్లి-94910302633, లింగాల- 9014987924, గండీడ్- 7893197695, అమ్రాబాద్ -9491030261పాటశాలల నందుసంప్రదించగలరని తెలిపారు.

## క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలి : జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం గద్వాల మండలం పరమాల గ్రామ శివారు వద్ద నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలవద్ద బడిబాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు 90 శాతానికి పైగా ఉంటేనే వాళ్లు చదువులో రాణిస్తార న్నారు. గతేడాది 10వ తరగతి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలోనే చివరి నుంచి రెండో స్థానంలో నిలవడానికి విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడమే ప్రధాన కారణం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతిభగల ఉపాధ్యాయులు ఉంటారని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య, రాత పుస్తకాలు అందజేయడమే కాక మధ్యాహ్న భోజన సౌకర్యం ఉందన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను అందజేశారు. బడిబాటకు సంబంధించిన కరపత్రాలను విద్యాశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కలెక్టర్ ను సన్మానించారు. నూతనంగా నిర్మించిన పాఠశాలకు అవసరమైన వంటగది, ప్రహరీ గోడ నిర్మించాలని ఉపాధ్యాయులు కలెక్టర్ ను కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని ఇందిర, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్, ఎం ఈ ఓ సురేష్, సెక్టోరియల్ అధికారి హంపయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వం అందిస్తున్న వసతులు సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి, ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం కల్వకుర్తి మండలం మార్చాలా గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోఉపాధ్యాయులు చిరంజీవి వెంకటరమణ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై సరస్వతి మాత విగ్రహానికి పూజలు నిర్వహించారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం తోపాటుగా మౌలిక వసతులను కల్పిస్తుందని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలలు ప్రజలందరి ఆస్తి అని వాటిని అందరూ సంరక్షించుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ ను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో డి ఈ ఓ గోవిందరాజులు, ఎంఈఓ బాసు నాయక్, ఆర్డిఓ శీను నాయక్, తాహసిల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో వెంకట రాములు, ఆయా శాఖల అధికారులు, గ్రామ నాయకులు వెంకట్ రెడ్డి, మల్లేష్, లక్ష్మారెడ్డి, బాలయ్య, కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య : జడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు.బుధవారం ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ఆమె కోరారు .విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంది కావున చదువుపై మక్కువతో పాఠశాలకు విధిగా రావాలని ఆమె కోరారు.తమ పిల్లలు చెడు మార్గాల వైపు వెళ్లకుండా పాఠశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ఏకరూప దుస్తుల తయారీ అప్పగించి సకాలంలో విద్యార్థులకు అందించారని ఆమె తెలిపారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆమె తెలిపారు.ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులకు విద్యను అందించాలని ఆమె కోరారు .అనంతరం విద్యార్థులకు తీపి మిఠాయిలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ సింగ్, మండల కో ఆప్షన్ మహమూద్, ఎంపీటీసీ ఉషారాణి ప్రేమ్ కుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, నాయకులు యాకోబ్ ,ప్రతాప్, పాఠశాల హెచ్ఎంలు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోనీ ప్రాథమిక పాఠశాల,నర్వలో విద్యా సంవత్సరం ప్రారంభ దినోత్సవం మరియు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను మండల,గ్రామ ప్రజలకు,తల్లిదండ్రులకు వివరిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి విద్యార్థి మీద 50 వేల నుండి 1,50,000 వరకు ఖర్చు చేస్తూ, నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మన రాష్ట్ర ప్రభుత్వం మక్తల్ నియోజకవర్గ నికి 16 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. అదేవిధంగా నర్వ మండలానికి ఒక్క కోటి 40 లక్షల రూపాయలు పాఠశాలల బలోపేతానికి మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే వాటిటి శ్రీహరి తెలిపారు. ఇట్టి మొత్తాన్ని భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నత చదువులకు ఉపయోగించుకోవాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో 100% క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో,ఇంగ్లీషు మాధ్యమంలో బోధన అందించటంతో పాటు, ఉచిత యూనిఫార్మ్,ఉచిత పుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి బలోపేతం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న సౌకర్యాలను తెలియజేసుకుంటూ కరపత్రాలను ముద్రించి ప్రచారం చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ మరియు వారి ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉచిత పాఠ్యపుస్తకాలను,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా కుట్టబడిన ఉచిత దుస్తులను ఆయన స్వయంగా విద్యార్థులకు అందజేశారు. ఎం.ఇ.ఓ.వెంకటయ్య మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేయటంతో పాటు గుణాత్మక విద్యను అందిస్తున్నందున ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలన్నారు. అదేవిధంగా పాతర్ చెడు గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు దుస్తులను పాఠ్య పుస్తకాలను పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యం. వెంకటయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజేష్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, అడిగేట్ నిరాజ్, కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, రవీందర్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, సుధాకర్ రెడ్డి, విజయ్, సుదర్శన్ గౌడ్ మండల,గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903